నమస్తే తెలంగాణ
తెలంగాణ జైత్రయాత్ర 2023
హైదరాబాద్ | ఆదివారం 12 నవంబర్ 2023 www.ntnews.com

గోరంతయినా ఉపకారం చేయని
గోడ గడియారాలు పంచినంత మాత్రాన
కాంగ్రెసోళ్ల టైం మంచిగైతదా?
అందుకే కేసీఆర్ సారు అంటున్నరు..
వంద రూపాయల విలువ చేయని వాచీలు,
చాక్లెట్లు, బొట్టు బిళ్లల హస్తం బాపతోళ్లు కావాల్నా?
పదేండ్లకు సరిపడా బంగారు బతుకులు ఇస్తున్న
బీఆర్ఎస్ కారు గుర్తు కావాల్నా? అని మన తలరాతను
మనమే రాసుకునే ఓటు గురించి పైలం చెప్పున్నరు.
-ఇల్లెందుల దుర్గాప్రసాద్

**91827 77222**
హ్యాట్రిక్ ఎలక్షన్- హ్యాట్రిక్ కేసీఆర్ కాన్సెప్ట్‌తో అసెంబ్లీ ఎన్నికల స్పెషల్ 'తెలంగాణ జైత్రయాత్ర'కు మీ నినాదాలు పంపాల్సిన వాట్సాప్ నెంబర్ ఇదీ.. మీ పేరు పంపడం మర్చిపోకండి.

## నాడు-నేడు

- గో'దారిలో'.. ఎడారి'



తలాపున గోదావరి ప్రయాణిస్తున్నా.. ఆనాడు తెలంగాణ గొంతు తడవలేదు. దూరదృష్టి కరువవ్వడంతో ఏటా వేల టీఎంసీల నదీజలాలు సముద్రం పాలయ్యేవి. భారీగా వర్షాలు కురిసినప్పుడు గోదావరిఖని సమీపంలోని నది నీటితో కళకళలాడుతూ కనిపించేది. నెల తిరిగేసరికి ఇదిగో ఇలా ఎడారిని తలపించేది. అఖండ గోదావరి అని పుస్తకాల్లో చదువుకోవడమే కానీ, క్షేత్రస్థాయిలో అందుకు విరుద్ధంగా నీటి జాడలేక పంటకాలువ కన్నా హీనంగా దర్శనమిచ్చేది.

- అఖండ జలసిరి



స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పబలంతో గోదావరి నిండుకుండలా మారింది. కాళేశ్వరం ఎత్తిపోతల పథకం ప్రారంభించిన తర్వాత జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని లక్ష్మీ బరాజ్ నుంచి జగిత్యాల జిల్లాలోని ధర్మపురి వరకు 190 కిలోమీటర్ల మేర అఖండ గోదావరి సాక్షాత్కరిస్తున్నది. ఈ మొత్తం పొడవులో 50టీఎంసీలకు పైగా నీళ్లు నిల్వ ఉంటాయి. ఏడాదంతా జలసిరి తొణికిసలాడటంతో సమీప గ్రామాల్లో భూగర్భ జలాలు పైపైకి చేరుతున్నాయి.

# అభివృద్ధికి అడ్డం.. గడ్డం బ్రదర్స్

అపార వనరులు ఉన్నప్పటికీ గత పాలకుల నిర్లక్ష్యానికి గురైన నియోజకవర్గం చెన్నూర్. కాంగ్రెస్ పాలకులు అభివృద్ధికి దూరం చేశారు. ఈ ప్రాంతాన్ని ఉపయోగించుకొని గడ్డం సోదరులు వినోద్, వివేక్ రాజకీయంగా ఎదిగారు కానీ, ప్రజల సమస్యలు విస్మరించారు. ఎమ్మెల్యేగా గెలిచిన వినోద్ మంత్రి అయ్యారు. వివేక్ ఎంపీగా గెలిచారు. పదేండ్ల పాటు ప్రజాప్రతినిధులుగా ఉండి చెన్నూర్‌ను బాగు చేద్దామని ప్రయత్నించలేదు.

**కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక చెన్నూర్‌కు కొత్త వెలుగులు వచ్చాయి. బాల్క సుమన్ ఎమ్మెల్యేగా గెలిచాక నిధుల వరద పారింది. ప్రగతి పనులన్నీ చకచకా చేస్తున్నారు. దశాబ్దాల నాటి ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపారు. గోదావరి, ప్రాణహిత నదులపై కోటపల్లి, చెన్నూర్, జైపూర్ మండలాల్లో ఎత్తిపోతల నిర్మించి కాళేశ్వరం బ్యాక్ వాటర్ ద్వారా లక్ష ఎకరాలకుపైగా సాగునీరు అందుతున్నది. ఇప్పుడు అభివృద్ధికి కేరాఫ్‌గా మారింది.**

### బాల్కతోనే చెన్నూరు ప్రగతి బాట.. దశాబ్దాల నాటి సమస్యలు పరిష్కారం

### మంత్రిగా అన్న.. ఎంపీగా తమ్ముడు.. కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యం

**2004**లో గడ్డం వినోద్ చెన్నూర్ ఎమ్మెల్యేగా గెలిచారు. ఐదేండ్ల పాటు కాంగ్రెస్ హయాంలో ఆయన మంత్రిగా పనిచేశారు. 2009లో పెద్దపల్లి నుంచి గడ్డం వివేక్ ఎంపీగా గెలిచారు. చెన్నూర్ అసెంబ్లీ నియోజకవర్గం పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోనే ఉంటుంది. ఇలా పదేండ్ల పాటు గడ్డం సోదరులు చెన్నూర్‌కు ప్రజాప్రతినిధులుగా కొనసాగారు. వీరి హయాంలో ఈ ప్రాంతం అభివృద్ధికి దూరమయ్యింది. కనీస మౌలిక సదుపాయాలకు కూడా ఇక్కడి ప్రజలు నోచుకోలేదు. గ్రామాలకు సరైన రోడ్లు ఉండేవి కాదు. వంతెనలు లేక వాగుల్లో ప్రాణాలను పణంగా పెట్టి ప్రయాణించాల్సి వచ్చేది. సర్కారు వైద్యం అందుబాటులో లేక ఎందరో ప్రాణాలు కోల్పోయారు.



మందమర్రి పట్టణంలో నిర్మించిన మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్

చెన్నూర్ చైతన్యం

#### సాకారమైన దశాబ్దాల కలలు

గడ్డం సోదరులు అభివృద్ధిని విస్మరించారని గుర్తించిన చెన్నూర్ ప్రజలు వాళ్లను వరుసగా ఓడిస్తూ బీఆర్ఎస్‌ను గెలిపిస్తున్నారు. తమ బాగు కోరేది బీఆర్ఎస్ మాత్రమేనని ఇక్కడి ప్రజలు నమ్మారు. 2014లో కేసీఆర్ సర్కార్ వచ్చాక ప్రజల నమ్మకం నిజమయ్యింది. చెన్నూర్‌లో మార్పు మొదలయ్యింది. దశాబ్దాల నుంచి డిమాండ్లుగానే ఉండిపోయి, ఎన్ని ధర్నాలు చేసినా అందని ద్రాక్షగానే మిగిలిపోయిన చెన్నూర్ రెవెన్యూ డివిజన్, చెన్నూర్ బస్‌డిపో కలలు సాకారమయ్యాయి. పారుపల్లి, అస్నాద్ కొత్త మండలాలుగా ఏర్పాటయ్యాయి. రోగమొ, నొప్పో వస్తే మంచిర్యాల, పొరుగు మహారాష్ట్రకు పోవాల్సిన అవసరం లేకుండా చెన్నూర్‌లో రూ.40 కోట్లతో వంద పడకల దవాఖాన నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. రూ.12 కోట్లతో నిర్మించుకున్న 50 పడకల మాతాశిశు దవాఖానను ప్రారంభించారు.

#### ఐదేండ్లుగా ప్రగతి పరుగులు

2018 ఎన్నికల్లో చెన్నూర్ ఎమ్మెల్యేగా బాల్క సుమన్ గెలిచాక అభివృద్ధి పనుల్లో వేగం పెరిగింది. నియోజకవర్గానికి ప్రత్యేకంగా నిధులు, ప్రాజెక్టులు తీసుకురావడంలో ఆయన విజయం సాధించారు. మందమర్రిలో 70 ఎకరాల్లో రూ.500 కోట్లతో ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీని నిర్మిస్తున్నారు. 250 ఎకరాల్లో రూ.50 కోట్లతో అద్భుతమైన కేసీఆర్ అర్బన్ ఎకో పార్కు పనులు మొదలుకానున్నాయి. చెన్నూర్ పట్టణంలో సెంట్రల్ లైటింగ్, కేసీఆర్ పార్క్‌ను అభివృద్ధి చేశారు. మండల కేంద్రాల్లో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటయ్యింది. ఎన్నో యేండ్ల నుంచి అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కారమయ్యాయి. వాగులు, వంకలపై 18 బ్రిడ్జిలు నిర్మించారు. మరికొన్ని బ్రిడ్జి కమ్ చెక్‌డ్యాంలు మంజూరై ఉన్నాయి. రూ.1,650 కోట్ల చెన్నూర్ ఎత్తిపోతల పథకానికి సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు. గోదావరి, ప్రాణహిత నదులపై కోటపల్లి, చెన్నూర్, జైపూర్ మండలాల్లో ఎత్తిపోతలను నిర్మించి కాళేశ్వరం బ్యాక్ వాటర్ ద్వారా నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు పైగా సాగునీరు అందించనున్నారు.

#### బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి పనులు..


- స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి రోడ్లు లేని అటవీ గ్రామాలు కన్నెపల్లి, సంకారం, బుద్ధారం, పంగిడి సోమారం గ్రామాల్లో రోడ్ల నిర్మాణం.
- తుంతుంగ, సుబ్బరాంపల్లి, సుద్దాల వాగులపై వంతెనల నిర్మాణం.
- మైనారిటీ గురుకుల, మాడల్, జ్యోతి బాపూలే బాలుర గురుకుల, బాలికల గురుకుల, బాలుర గురుకుల పాఠశాలల నిర్మాణం.
- మున్సిపాలిటీలుగా ఏర్పాటైన చెన్నూర్, రామకృష్ణాపూర్ పట్టణాలు. భీమారం, పారుపల్లి, అస్నాద్ కొత్త మండలాల ఏర్పాటు.
- రామకృష్ణాపూర్ పట్టణంలో సింగరేణి స్థలాల్లో నివసిస్తున్న 4 వేల మందికి పట్టాల పంపిణీ.
- మందమర్రిలో రూ.29.68 కోట్లతో 560, రామకృష్ణాపూర్‌లో రూ.15.16 కోట్లతో 286 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం.
- మున్సిపాలిటీల్లో రూ.800 కోట్లతో అభివృద్ధి పనులు. మినీ ట్యాంక్‌బండ్‌లు, పార్కులు, ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ల నిర్మాణం.
- మున్సిపాలిటీలతో పాటు గ్రామాల్లో అన్ని వసతులతో కూడిన 'సమ్మక్క-సారలమ్మ' మహిళా భవనాల నిర్మాణం.



చెన్నూర్‌లోని 50 పడకల ఆసుపత్రి

ఫన్‌టాస్టిక్

## చేతికి మిగిలేది అదే!



'దేవుడా!... ఓ మంచి దేవుడా!'

'అదేంటి స్వామీ పిలవగానే వచ్చేశావు?'

'నువ్వు ఏ దేవుడి కోసం ప్రార్థించావు?'

'ఇంకే దేవుడి గురించి ప్రార్థిస్తాం. ఎన్నికల సమయంలో ఓటరు దేవుడి గురించే కదా ...'

**'అంతే కదా? ఇది నేను ప్రత్యక్షం అయ్యే సీజన్. ఎందుకు తపస్సు చేస్తున్నావో త్వరగా చెప్పు?'**

'ఎన్నికల్లో అన్ని పక్షాలను కరుణించేది, శిక్షించేది నువ్వే కదా? సర్వేలు, మీడియా వార్తలు, చిలక జోస్యాలు వీటన్నింటికన్నా మిమ్మల్నే నేరుగా అడిగి ఈసారి ఎవరిని ఏ విధంగా కరుణించనున్నావు? ఎవరిని ఎలా శిక్షించనున్నావు అనేది ముందుగానే తెలుసుకోవాలని వచ్చాను. చెప్పండి దేవా?'

**'గడుసు వాడివే. దేవుడికి ఎలాంటి పక్షపాతం ఉండదు. అందరికీ వారు వారు కోరుకున్నది ఇస్తాను'**

'ఓటరు దేవుడు గారు! మీరు ఇలా రాజకీయ నాయకుడిగా డొంక తిరుగుడుగా మాట్లాడకండి. సూటిగా చెప్పండి. అందరి కోరికలు తీరిస్తే అందరు ఎలా గెలుస్తారు. ఎంత మంది పోటీ పడ్డా ఒకరే కదా గెలిచేది?'

**'నువ్వన్నదీ నిజమే... నేను చెప్పిందీ నిజమే. అబద్ధం చెప్పడం లేదు. గతంలోనూ ఎవరు కోరుకున్నది వారికి ఇచ్చా. ఇప్పుడూ అంతే, కోరుకున్నది ఇస్తాను'**

'నేను నమ్మను మీరు అబద్ధం చెబుతున్నారు'

**'తెలంగాణ ఉద్యమం గుర్తుందా? కేసీఆర్ ఏం మాట్లాడినా తెలంగాణ కావాలి అనే అన్నారు. కాంగ్రెస్ నేత వి హనుమంతరావు ఏమన్నారు?**

ఏమో మీరే చెప్పండి?'

**'కేసీఆర్ నిరంతరం తెలంగాణ కావాలి అంటే ఆయనకు తెలంగాణ ఇచ్చాను. కుక్కలు కూడా ఇంటివద్ద ఉండవు అని చెప్పిన హనుమంతరావుకు కలవరించింది ఇచ్చానో లేదో టికెట్ కూడా దక్కని ఆయన ఇంటికి వెళ్లి చూడు.'**

'ఆ .. ?'

**'ఏంటీ ఇంకా నమ్మకం కలగడం లేదా?** ఇదేమీ మంత్రం కాదు మాయాకాదు. సైకాలజీ ఎప్పుడో కనిపెట్టిన విషయం. నిరంతరం మనం దేని గురించి మాట్లాడతామో, మన నాలుక మీద ఏది నాట్యం చేస్తుందో అదే మనకు దక్కుతుంది. నీకు ఇంకా అనుమానాలు ఉంటే 2018 ఎన్నికలకు ముందు రోజులు గుర్తు తెచ్చుకో ?'

**'ఏం జరిగింది?'**

'బీజేపీ, కాంగ్రెస్‌తో పాటు కొన్ని పార్టీలు ఇందిరాపార్క్ ...ధర్నా చౌక్ దగ్గర ధర్నా చేసే హక్కు కోసం నిరంతరం తపించారు. అదే సమయంలో గెలిపిస్తే తెలంగాణను అభివృద్ధి పథం వైపు తీసుకువెళతాను అని కేసీఆర్ జపించారు. 2018లో ధర్నా చౌక్ కోరుకున్న వారికి ధర్నా చౌక్, అభివృద్ధి కోసం విజయాన్ని ఆశించిన వారికి విజయాన్ని ప్రసాదించానా లేదా?'

**'అవును... అయితే ఈసారి అందరి కోరిక ఎలా తీరుస్తావు?'**

'ఎవరి నాలుక మీద ఏం నాట్యం చేస్తే అది ఇస్తాను. హస్తం పార్టీ అధ్యక్షుడు నిరంతరం పిండాలు, బొందలు, తొక్కుతా, తాట తీస్తా అంటూ... పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నాడు. ఆయన చేతికి పిండాలే దక్కుతాయి. గతంలో ఉన్న పార్టీకి పిండం పెట్టి సైకిల్ దిగి చేతిని పట్టుకున్నాడు. చేతిలో పిండం పెట్టక పోతే... నేను మాట తప్పితే అప్పుడు నిలదీయి. మరి నువ్వేం కోరుకుంటున్నావు?'

'తెలంగాణ ఇలానే సస్యశ్యామలంగా ఉండాలని ...'

**▪ మురళి**

సామాన్యుల మాట

## పెన్నిధిగా సీఎం సహాయనిధి



రెండేండ్ల కిందట నాకు కరోనా వచ్చింది. స్థానిక వైద్యులను ఆశ్రయిస్తే.. ప్రైవేటు దవాఖానకు వెళ్లమన్నారు. అప్పుచేసి మరీ మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని నవోదయ దవాఖానలో చేర్పించారు. ప్రాణాలతోని బయటపడ్డా, అప్పు మాత్రం మిగిలింది. దాన్ని తీర్చే స్థోమత లేకపోవడంతో సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం కోసం మా జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సారును కలిశాను. ఆయన వెంటనే స్పందించారు. సీఎంఆర్ఎఫ్ పథకం కింద రెండు లక్షల రూపాయలు మంజూరయ్యాయి. వాటితోని అప్పులు తీర్చాం. సీఎంఆర్ఎఫ్ పథకం నా కుటుంబాన్ని అప్పుల పాలుకాకుండా కాపాడింది.

*- ఏనుగొండ బాల్‌రాజ్, సిద్ధోటం, నవాబ్‌పేట మండలం, మహబూబ్‌నగర్ జిల్లా*



సీఎం సహాయనిధి లబ్ధిదారులు

ద లీడర్..



#### ఉద్యమంలో కీలకపాత్ర...

ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు. జర్నలిస్టు నాయకుడిగా, (టీజేఎఫ్) వ్యవస్థాపక సభ్యుడిగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా హైదరాబాద్ కేంద్రంగా ఎన్నో ఉద్యమాలు చేశారు. సీమాంధ్ర పాలకుల అరాచకాలను ఎండగడుతూ ప్రజల్లో చైతన్యం నింపారు. పరకాల ప్రభాకర్ 'రుజువులు లేని తెలంగాణ ఉద్యమం' పుస్తకం పేరుతో తెలంగాణ ఉద్యమాన్ని అవమానించే ప్రయత్నంచేయగా, జర్నలిస్టులంతా చంటి క్రాంతి కిరణ్ నేతృత్వంలోనే పుస్తకావిష్కరణను అడ్డుకున్నారు. ఈ సభలో క్రాంతి కిరణ్ చేయి తెగగా, గాయాలపాలై దవాఖానలో చేరాల్సి వచ్చింది. జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నారు. తెలంగాణ జర్నలిస్టులను అంతర్జాతీయ జీవవైవిధ్య సదస్సుకు హాజరుకాకుండా నిషేధించడంతో, వివక్ష, వెలికి వ్యతిరేకంగా భారీ ర్యాలీ తీయడం ఒక చరిత్రగా చెప్పుకోవచ్చు. ఢిల్లీలో వెయ్యి మంది జర్నలిస్టులతో భారీ ర్యాలీని నిర్వహించారు. జేఏసీ తరఫున నిర్వహించిన ఆందోళనల్లో పాల్గొన్నందుకు జోగిపేట ఠాణాలో కేసు నమోదయ్యింది.

# నినదించిన.. అక్షర కిరణం

### జర్నలిస్టుగా ప్రస్థానం • కలాలను ఏకం చేసిన క్రాంతి • రైతు ఆత్మహత్యలపై అన్వేషణ

**కాంతినిచ్చే కిరణాలతడు.. క్రాంతిని కాంక్షించే అభ్యుదయ వాది. 'క్రాంతి' ఆయన పేరేకాదు.. ఆయన తత్వం కూడా. ఎక్కడున్నా.. ఏ పనిచేసినా ఆయన శైలి, ఆలోచన ఆద్యంతం భిన్నంగా ఉంటాయి. హక్కుల కార్యకర్త, జర్నలిస్టు, తెలంగాణ ఉద్యమకారుడిగా ఆయన జీవితం నిత్యం పోరాటాలమయం. ఆ పోరాడే తత్వమే ఆయనకు గుర్తింపును తెచ్చింది. తెగించి కొట్లాడే తత్వమే ఆయన్ను ఎదిగేలా చేసింది. ఆయనే అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్.**

క్రాంతి కిరణ్ జర్నలిస్టుగా తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఆ సమయంలో రైతుల ఆత్మహత్యలు అధికంగా జరుగుతుండేవి. ఈ చావులకు వ్యతిరేక పోరాటంలో పాల్గొన్నారు. దీనిపై ప్రజలను చైతన్యం చేసే కార్యక్రమాల్లో ప్రధాన పాత్ర పోషించారు. రైతుల ఆత్మహత్యలకు గల కారణాల అన్వేషణపై నిజ నిర్ధారణ కమిటీలో సభ్యుడిగా ఉన్నారు. ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న ఉద్యమంలో ముందుండి పోరాడారు.

#### తొలిప్రయత్నంలోనే విజయం..

ఎమ్మెల్యే క్రాంతి కిరణ్‌కు ఎలాంటి రాజకీయ కుటుంబ నేపథ్యం లేదు. ఆయన పోటీచేసిన తొలి ప్రయత్నంలోనే విజయాన్ని సాధించారు. ఉమ్మడి రాష్ట్రానికి ఉప ముఖ్యమంత్రిగా పనిచేసిన దామోదర రాజనర్సింహ్మను, వెండితెరపై నవ్వులు పూయించిన కమెడియన్ బాబూ మోహన్‌లను క్రాంతికిరణ్ అనే ఓ సామాన్యుడు మట్టి కరిపించారు. తెలంగాణ జర్నలిస్టులను ఏకంచేసి, భావజాలాన్ని వినిపించి, ఉద్యమాన్ని అగ్రభాగంలో నిలిపి 14 ఏండ్ల పాటు పోరాడిన క్రాంతి కిరణ్, ఇప్పుడు తెలంగాణ పునర్నిర్మాణ యజ్ఞంలో భాగస్వామ్యమవుతున్నారు. తాజా ఎన్నికల్లో మళ్లీ అందోల్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీచేస్తున్నారు.

#### అందోల్ సస్యశ్యామలం..

కాళేశ్వరంతో గోదావరి జలాలను నియోజకవర్గానికి తెచ్చేందుకు కృషిచేస్తున్నారు. సీఎం కేసీఆర్ చేతుల మీదుగా సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల పనులకు శంకుస్థాపన చేయించారు. రానున్న రోజుల్లో సింగూరు నుంచి గోదావరి జలాలు అందోల్ నియోజకవర్గానికి చేరి సస్యశ్యామలం కానున్నది.

